# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-7 17, నవంబరు, 2014

యాదగిరి గుట్టను వాటికన్ సిటి మాదిరిగా అభివృద్ధి చేయడానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదేశించారు. తిరుపతి మాదిరిగా యాదగిరిగుట్టకు కూడా స్వతంత్ర ప్రతిపత్తికల సంస్థను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. యాదగిరిగుట్ట అభివృద్ధికై ప్రణాళికలు రూపొందించడానికి, అమలు చేయడానికి కార్యక్రమాల పర్యవేక్షణాధికారిగా శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ జి.కిషన్‌రావును నియమించారు.

సచివాలయంలో సోమవారం ముఖ్యమంత్రి యాదగిరిగుట్ట అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు బివి.పాపారావు, శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ జి.కిషన్‌రావు, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.నర్సింగరావు, ప్రత్యేక కార్యదర్శి భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టపై ప్రస్తుతం ఉన్న గోపురం కన్నా ఇతర కట్టడాలే ఎత్తుగా కనిపిస్తున్నాయని అన్నారు. వాటిని తొలగించి గోపురం మొత్తం స్పష్టంగా కనిపించే విధంగా ఇతర నిర్మాణాలు చేపడతామన్నారు. గోపురాన్ని స్వర్ణ తాపడంతో చేస్తామన్నారు. మొత్తం యాదగిరిగుట్ట ప్రాంతంలో రెండు వేల ఎకరాలు సేకరించి కళ్యాణమండపాలు, వేద పాఠశాల, సంస్కృత పాఠశాల నిర్మించాలన్నారు. యాదగిరి నరసింహస్వామి అభయారణ్యాన్ని కూడా అభివృద్ధి చేస్తామన్నారు. గుట్టపైన కూడా సుగంధం వెదజల్లే వృక్షాలు, లాన్లు, ల్యాండ్ స్కేపింగ్ చేయాలని సూచించారు. యాదగిరిగుట్టలో లక్ష్మీ నరసింహ స్వామి కటాక్షం కోసం దీక్షలు చేస్తూ అక్కడే కొద్ది రోజులు ఉండే మానసిక వ్యాధి గ్రస్తులు, ఇతర మొక్కులు మొక్కుకున్న వాళ్ల కోసం ప్రత్యేక బహుళ అంతస్తుల భవనాలు నిర్మించాలని చెప్పారు. యాదగిరి గుట్ట క్షేత్ర పాలకుడైన హనుమంతుడిని కూడా ప్రత్యేకంగా కొలుచుకోవలసిన అవసరం

వుందని చెప్పారు. దేశంలోనే అతిపెద్దదైన హనుమంతుడి విగ్రహాన్ని అక్కడ ప్రతిష్ఠించనున్నట్లు వెల్లడించారు. గుట్టపైనున్న ప్రధాన ప్రదేశాలకు ఆధ్యాత్మిక పేర్లను పెడతామన్నారు. యాదగిరి ప్రధాన గుట్టలతో పాటు చుట్టు ప్రక్కల ఉన్న చిన్న చిన్న గుట్టలు,రాయిగిరి, గంధమల్ల చెరువులను కూడా పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఔటర్ రింగురోడ్డు అవతలి ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన రీజినల్ రింగురోడ్డును యాదగిరిగుట్ట మీదుగా తీసుకెళతామని చెప్పారు. యాదగిరిగుట్ట పవిత్రతను, ప్రాముఖ్యతను కాపాడటానికి అక్కడ ఇతర ప్రైవేటు కట్టడాల నియంత్రణ పెట్టనున్నట్లు వెల్లడించారు.

------------------------------------------------------

సిపిఆర్ఓ టు సిఎం